## కలెక్టర్‌ను కలిసిన గన్యా తండా ప్రజలు


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గన్యతండావాసులు

**చిలిపిచెడ్, మార్చి 30 ప్రభాతవార్త :** మెదక్‌జిల్లా చిలిపిచెడ్ మండలం గన్యాతండా గ్రామానికి చెందిన ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కలిసి గ్రామంలోని 204 సర్వేనంబర్ భూమి సమస్య గురించి వివరించారు. ఈ సందర్భం గా కలెక్టర్ ప్రజల సమస్యను శ్రద్ధగా విని, దానిపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్యాతండా సర్పంచ్ గుగ్లోత్ నీలా పాండునాయక్, బీఆర్ఎస్ నాయకులు రాజు నాయక్, బాబ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## వైభవంగా సీతారాముల రథోత్సవం

**కొండపాక, మార్చి 30, ప్రభాతవార్త :**

అంగరంగా వైభవంగా శ్రీసీతారాములు రథోత్స వం సోమవారం నిర్వహించారు. మండల కేంద్రమైన కుకునూరుపల్లిలోని గోద సమేత రామాలయంలో శ్రీరామనవమి ఉత్స వాలు ఘనంగా జరిగాయి. సీతా రామలక్ష్మణులను గరుడ వాహనంపై వైభవంగా గ్రామంలోని వీధుల గుండా రథోత్స వం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కళాకారుల కోలటం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తును అలరింపజేశాయి. మహిళలు మంగళహారతులతో ఘనంగా నిరాజనాలు పలికారు.

మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం యాదవ్ కుటుంబ సభ్యుల అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ సర్పంచ్ కాచం నవీన్, మాజీ ఎంపిటిసిలు భూరమైన భూములు గౌడ్, ఇండ్ల కనకయ్య, మేఘన పౌండేషన్ ఛైర్మన్ మల్లం ఐలయ్య, నరేందర్, అమర్, వాసవీ క్లబ్ మాజీ అధ్య క్షుడు ఉప్పల రాజు, గ్రామస్తులు, పాల్గొన్నారు.


ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు సం బంధిత శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజలు తమ సమ స్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసని దరఖాస్తులను పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 200 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, ఎఒ రాజ్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రూ. 47.4 కోట్లతో మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం


మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ యూనుస్

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** 2026-27 ఆర్థిక సంవ త్సరానికి 47.04.20 కోట్లతో మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదిం చింది. సోమవారం మున్సిపల్ చైర్మన్ యండి యూనుస్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం కొనసాగింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 47.04.20 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలి పింది. 226-27 సంవత్సరంలో మున్సిపల్ ఆదాయం 20 కోట్ల 93 లక్షల అంచనాలతో రూపొందించారు. బడ్జెట్‌లో 25 కోట్ల 90 లక్షల ప్రభుత్వ నిధులు ఉన్నాయి. 9 కోట్ల 89 లక్షలతో మిగులు బడ్జెట్‌గా అంచనాలతో రూపొందించారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి కౌన్సిలర్లు తీసుకురాగా సమస్యలను పరిష్కరిస్తామని చైర్మన్ హామి చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష సురేందర్‌రెడ్డి, కమిషనర్ క్షేత్రం నాయక్, డిఈ దీప్తి చంద్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సాకారం

**మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి**


ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తున్న సుహాసిని, ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ రూరల్, మార్చి 29, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కలసాకారమైందని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. సోమవారం రెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరుతుందని ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరిక ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మ అశోక్‌గౌడ్, నాయకులు, పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ తనిఖీ

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను సోమవారం జిల్లా కో-ఆర్డినేటర్ కిరణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలో రోగులు, క్షతగాత్రులకు అందుబాటులో ఉన్న మందుల నిల్వలను, రికార్డులను, వైద్య పరికరాలను క్షుణంగా పరిశీ లించారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వడదెబ్బ కేసుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఈఎంటీ రజాక్, పైలట్ దుర్గయ్య పాల్గొన్నారు.


అల్లాదుర్గంలో 108 అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా కో-ఆర్డినేటర్ కిరణ్‌కుమార్

# 2న జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

**పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు సిద్దంగా ఉండాలి... సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహణకు పూర్తిస్థాయి లో సమాచారంతో సిద్దంగా ఉండాలని సిద్దిపేట జిల్లా కలెక్టక్ కె.హైమావతి అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్‌లో సోమవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామసభలో అన్నిశాఖలకు సంబంధించిన పథకాల అమలు పూర్తి వివరాలను గ్రామసభలో ప్రజలతో పంచుకోవడం జరుగుతుం దని, అన్నిశాఖలు పూర్తి వివరాలను గ్రామాల వారీ గా సిద్ధం చేసి ఆయా మండలాల ఎంపిడిఓలకు పంపించాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్య క్రమాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్, రూ.500 సబ్సిడీ గ్యాస్, సన్నవడ్లకు బోనస్, ఆర్టీసి బస్సుల్లో మహి ళల ఉచిత ప్రయాణం, కళ్యాణలక్ష్మీ, షాదిముబా రక్, కొత్త రేషన్‌కార్డుల జారీ తదితర పథకాల వివరాలను అందించడంతోపాటు లబ్దిదారులచే సభలో మాట్లాడించా లన్నారు. అలాగే ప్రభుత్వం ప్రారంభించేందుకు సిద్దంగా ఉన్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ప్రైమరీ స్కూల్ నుంచి ఇంటర్ వరకు అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, దివ్యాంగ ఇంటర్ విద్యార్థులకు వాహనాల పంపిణీ తదితర అంశాలపై చర్చించేందుకు అవసరమైన సమాచారం సేకరించాలన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్‌లో నిర్వహించనున్న ఆరోగ్యం, రహదారి భద్రత, పిల్లల భద్రత, మాదకద్రవ్యా లకు నో.. కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమం లో స్థానిక సంస్థల జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమన, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాలో 421 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు...**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

2025-26 రబీ కాలానికి సంబంధించిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా స్వీక రించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి రైస్ మిల్లర్ల కు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 421 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 5 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ఏ రోజుకారోజు వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేయడం జరుగుతుందన్నారు. 48 బాయిల్డ్ రైస్ మిల్లులు, 64 ఇతర రైస్‌మిల్లులు జిల్లాలో ఉన్నా యని ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా ప్రతి రోజులు మిల్లులకు వచ్చే వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి జి.తనూజ, డిఎం గోపికృష్ణ, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఈవో అశోక్

## రైతులకు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఇవో అశోక్**

**వెల్దుర్తి, మార్చి 30, ప్రభాతవార్త :** రైతులకు పంట రుణాలతో పాటు బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు అందించడం జరుగుతుందని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వార్షిక మహాజనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, సొసైటీ ఇన్‌చార్జ్ పర్సన్ ఇంచార్జ్ యాకూబ్ అలీ, సూపర్ వైజర్ రమేష్, డిసిసిబి మాజీ చైర్మన్ అనంతరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా సీఈఓ అశోక్ మాట్లాడుతూ వెల్దుర్తి సొసైటీలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పనిచేస్తుందని అందుకు రైతులు సహాయ సహకారాన్నించాలన్నారు. సొసైటీ ముందంజలో ఉందని సభ్యులకు ఎలాంటి సమస్యఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే సొసైటీ నివేదిక లను చదివి వినిపించారు. 2025-26 సంవత్సర బడ్జెట్లో 11.07 రైతులకు స్వల్పకాలిక రుణాలు అందించడం జరిగిందన్నారు. అలాగే 1.37 కోట్లలో దీర్ఘకాలిక రుణాలు అందించడం జరిగిందని ఆయన వివరించారు. సొసైటీ అభివృద్ధికి పాలకవర్గం సూచనలు సలహాలు ఇవ్వాలని తద్వారా సొసైటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## అంతర్గాంలో సైడ్ డ్రెయిన్ పనులు ప్రారంభం

**సిర్గాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంతర్గాంలోని ఎస్సీ కాలనీలో సీఆర్ఆర్ నిధులైన రూ. 10 లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రెయిన్ పనులను ఆదివారం సర్పంచ్ రవీందర్ పాటిల్ ప్రారంభించారు. 360 మీటర్ల పొడువున సైడ్‌డ్రెయిన్ పనులు నిర్మిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.


అంతర్గాంలో సైడ్ డ్రెయిన్ పనులు కొనసాగుతున్న దృశ్యం



చిన్నశంకరంపేటలో తహసీల్దార్‌కు దరఖాస్తును ఇస్తున్న సర్పంచి నరేష్

## గ్రామాభివృద్ధి పనులకు స్థలం కేటాయించండి

**చిన్నశంకరంపేట, మార్చి 29,ప్రభాతవార్త:** గ్రామంలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని మల్లుపల్లి గ్రామ సర్పంచి ఇమ్మడి నరేష్ కొరారు. సోమవారం చిన్నశంకరంపేటలో తహసీ ల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ మాలతికి దరఖాస్తును సమర్పించారు. గ్రామంలో నూతనంగా నిర్మించే అంగన్‌వాడీ భవనం, పంచాయతీ కార్యాలయం, మహిళా సమాఖ్య భవనాలకు అధికా రులు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాగే మెదక్‌లోని ప్రజా వాణిలో అదనపు కలెక్టర్ నగేష్‌కు దరఖాస్తును అందించినట్లు నరేష్ తెలి పారు. కార్యక్రమంలో ఉప సర్పంచి గణేష్, రాజవంశీ, భూమయ్య, నారా యణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

**చిన్నశంకరంపేట, మార్చి 29, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా... తమ సమస్యలు పరిష్కరించకపోవడం బాధకర మని మండల ఆశావర్కర్లు అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలో సిఐటియు ఆధ్వర్యంలో మెదక్-చేగుంట రహదారిపై నిరసన వ్యక్తంచేశారు. ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద న్నారు. న్యాయమైన హక్కులపై అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా వర్కర్లను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వనిత, రేణుక, శ్రవంతి, సంతోషలు ఉన్నారు.


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఆశావర్కర్లు

# మున్సిపల్ బడ్జెట్‌లో పట్టణాభివృద్ధికి పెద్దపీట

**మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగా రాధిక భూపతి రాజు**


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు

**మెదక్ టౌన్, మార్చి 30, ప్రభాతవార్త :**

మెదక్ మున్సిపాలిటీకి 202627 ఆర్థిక సంవ త్సరానికి అంచనా బడ్జెట్ రూ. 104 కోట్ల 94 లక్షల 74వేలు ఆమోదించారు. ఛైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్ అధ్యక్షతన బడ్జెట్, సాధారణ మున్సిపల్ సమావేశం జరిగింది. ఖర్చులు వంద కోట్ల 4 లక్షల 73 వేలుగా నిర్ణయించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సుమారు 88.24 కోట్ల రూపాయలు అధికంగా నిధులు సమకూరు తాయన్న అంచనాలను రూపొందించారు. వివిధ గ్రాంటుల ద్వారా యూఐడీఎఫ్ కింద 18.70 కోట్లు, టీయూఎఫ్ఐడీసీ 37.50 కోట్లు, ఎల్డీఎఫ్ కింద రూ. 29.10 కోట్లు, ఎస్ఎఫ్సి కింద రూ. 2.16 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా కోటి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల గ్రాంట్ల ద్వారా రూ.84 లక్షలు, ఎస్ఆర్ఎఫ్ ద్వారా రూ.20లక్షలు ఈసారి సమకూరే అవకాశముందని బడ్జెట్లో పొందు పర్చారు. బడ్జెట్‌లో పట్టణాభివృద్ధి, మౌలిక వస తుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలకుప్రాధాన్యత ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం సమావేశంలో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితి, డ్రైనేజ్ వ్యవస్థలో లోపాలు, తాగు నీటి సమస్యలు, వీధిదీపాల ఏర్పాటు వంటి అంశా లను సభ్యులు బట్టి ఉదయ్ కుమార్, మామిళ్ళ ఆంజనేయులు, జుబేర్‌అహ్మద్, శృతి, సోహాయల్, లక్ష్మీ స్వరాగిణి, కొటాల లలిత, శంసున్నిసా బేగం తదితరులు ప్రస్తావించారు. చైర్‌పర్సన్ రాధిక స్పందిస్తూ కౌన్సిలర్లు సూచించిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరగా పరిష్కరించే దుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆమె విజ్ఞప్తి చేశారు. వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ముక్తాపూర్‌లో అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇంటి దృశ్యం

## ముక్తాపూర్‌లో అగ్నిప్రమాదం... ఇల్లు దగ్ధం

**-కాలిపోయిన నిత్యావసర సరుకులు**

**నాగల్‌గిద్ద, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో కానిస్టేబుల్ తుకారం ఇంట్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంట్లో నివాసం ఉంటున్న అంగన్‌వాడీ టీచర్ మధ్యాహ్నం పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిమిత్తం బయటకు వెళ్లగా ఇంట్లో అకస్మాత్తుగా మంటు చెలరేగడంతో ఇంట్లో ఉన్న 50వేల రూపాయలు అగ్నికి ఆహుతైపోగా నిత్యావసర సరుకులు కాలిబూడిదయ్యాయి. ఇంట్లో మంటలు చెలరేగుతున్నట్లు గమనించి ప్రజలు మంటలను ఆర్పేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కాలిపోయిన ఇంటిని పరిశీలించారు.

## పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

**ములుగు, మార్చి 30 (ప్రభాతవార్త):** పశువులను అక్రమంగా తరలిస్తున్న డిసిఎం వాహనాన్ని ములుగు పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రఘుపతి కథనం ప్రకారం... ఆదివారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా సిద్ది పేట నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న మహారాష్ట్రకు చెందిన డిసిఎం వాహ నాన్ని తనిఖీచేయగా అందులో 18 పశువులను గుర్తించారు. డిసిఎం వాహన యజమాని మహారాష్ట్రకు చెందిన అజీజ్ లడక్‌కు చెందినదిగా తెలిసింద న్నారు. డిసిఎం డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పశువులతో ఉన్న వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తర లించి కేసు నమోదు చేసి పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.5 వేలు జరిమానా

**కొండాపూర్, మార్చి 30 (ప్రభాతవార్త) :** మద్యం తాగి కారు నడిపిన మహిళపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రూ.5,000 జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో మండలంలోని మల్లేపల్లి గ్రామంలో లావణ్య అనే మహిళ మద్యం సేవించి కారును నడుపుతూ పోలీసులకు పట్టుబడింది. ఈ మేరకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఈ కేసును సోమవారం సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, కోర్టు ఆమెకు రూ.5,000 జరిమానా విధించింది. అనంతరం కౌన్సిలింగ్ చేసి ఆమె కారును విడుదల చేసినట్లు ఎస్ఐ కె. సోమేశ్వరి తెలిపారు. ఇలాంటి డ్రంక్ అండ్ డ్రైవ్ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్


సీజ్ చేసిన ట్రాక్టర్

**కోహెడ, మార్చి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలి స్తున్న వారిపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం నమ్మదగిన సమాచారం మేరకు బండారి రవి ట్రాక్టర్ (టిఎస్ 36టి7982)లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని సీజ్‌చేసి నింది తుడిపై కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. మండలంలో అక్రమం గా ఇసుక రవాణాచేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ అభిలాష్ హెచ్చరించారు.

## భవనంలో షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలను

**16 కుటుంబాలను కాపాడిన స్థానికులు**

**జిన్నారం, మార్చి 30, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ సర్కిల్ ఐడీఏ బొల్లారం డివిజన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటరెడ్డినగర్‌లో సోమవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శ్రీవాణినగర్ కాలనీకి చెందిన ఉమామహేశ్వరరావు నివాసముండే మూడు అంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోని విద్యుత్ ప్యానెల్ బోర్డులో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అప్రమత్తంగా స్పందించినస్థానికులు భవనంలోని 16 కుటుంబా లను ముందుగానే బయటకు తరలించడంతో ప్రమాదం తప్పింది. సమాచా రం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో నాలుగు ద్విచక్ర వాహనాలు దగ్ధమ య్యాయి. సమయానికి బయటపడటంతో ప్రాణనష్టం జరగలేదు. సీఐ రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## హుగ్గెల్లి తండాలో షార్ట్‌సర్క్యూట్‌లో ఇల్లు దగ్ధం

**జహీరాబాద్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హెగ్గెల్లి తండాలో సోమవారం రాథోడ్ కృష్ణ ఇల్లు షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయింది. ఇల్లు కాలుతున్నట్లు గమనించిన అక్కఉన్న వారు స్పందించి సర్పంచ్ సహ కారంతో అగ్నిమాపక కేంద్రానికి, పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమా చారం అందించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు సహకరించారు. అగ్ని ప్రమాదంలో 4 లక్షల 50వేల రూపాయల నిత్యావసర సరుకులు, పట్టా పాసుపుస్తకం కాలిపోయాయి. బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందిస్తామని సర్పంచ్ ఓదార్చారు.


షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన దృశ్యం

## సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గణపతి, సరస్వతీమాత విగ్రహప్రతిష్ఠాపన



గణపతి, సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన దృశ్యం

**సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త:** శ్రీసరస్వతీ శిశుమందిర్ సదాశివపేట పాఠశాలలో సోమవారం గణపతి, సరస్వతీమాత విగ్రహ ప్రతిష్ఠాపన వేదమంత్రాల జరిగిందని పాఠశాల ప్రధాన వారి సంగమేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నవగ్రహహోమం, యజ్ఞం, అభిషేకం నిర్వహించారు. విద్యార్థులు గేయాలు పాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్త డాక్టర్ రాంప్రసాద్, డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటరీ డిస్ట్రిక్ట్, చీఫ్ గెస్ట్ ఓదెల ప్రభుగుప్త, ప్రెసిడెంట్ ఆఫ్ రోటరీ క్లబ్ సదాశివపేట ఈ కార్యక్రమాన్ని శరపుండ్ల శ్రీమతిసంతోషిని కోశాధికారి చేతులమీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపూర్ అశోక్ పాఠశాల అధ్యక్షులు, లక్ష్మణ్ పాఠశాల కార్యదర్శి, సరాఫ్ శ్రీనివాస్, మిగతా కమిటీ మెంబర్స్, పోషకులు, మాతాజీలు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు అన్నిరంగాల్లో కృషిచేయాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలో ఆదివారంరాత్రి శాంతినికేతన్ విద్యాలయంలో 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్‌చైర్మన్ రేణుకరవిశంకర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బొగ్గు శ్రీనివాస్, ఈశ్వరమ్మదేవయ మందిరం అధ్యక్షుడు వెంకన్నబాబు, వెంకటాపూర్ ఉపసర్పంచ్ మహేందర్, ఎంకేపల్లి వార్డ్ మెంబర్ అక్షయ్‌కుమార్‌ల పూజాకార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ సుప్రియ, పాఠశాల ఉపాధ్యాయులు పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజసేవే రోటరీ క్లబ్ లక్ష్యం

**-నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే జాబ్‌మేళా**

**సదాశివపేట, మార్చి 30, ప్రభాతవార్త:** సమాజసేవే రోటరీ క్లబ్ లక్ష్యమని గవర్నర్ రాంప్రసాద్ అన్నారు. సోమవారం సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభుగుప్త ఆధ్వర్యంలో పద్మనాభ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్‌మేళా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రోటరీ క్లబ్ 3150 గవర్నర్ రాంప్రసాద్, మొయినాబాద్ లేక్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు ఓదెల రాజశేఖర్, రవీంద్ర మంపల, మహీంద్రాఅండ్‌మహీంద్రా జహీరాబాద్ ప్లాంట్ ఇన్చార్జి అనిల్‌మహేందర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఈ సంవత్సరకాలంలో రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు, ఇతర సేవాకార్యక్రమాల రివ్యూ సమావేశం జరిగింది. అనంతరం జరిగిన జాబ్‌మేళాలో 78మంది అభ్యర్థులు హాజరుకాగా.. 27మంది అభ్యర్థులు ఉద్యోగాలకి ఎంపిక కాబడ్డారు. ఎంపికకాబడ్డ అభ్యర్థులకు రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాంప్రసాద్, సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు, మొయినాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్, మహీంద్రా ప్లాంట్ ఇన్చార్జి అనిల్ చేతులమీదుగా నియామకపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్‌కుమార్, కార్యదర్శి ఎలక్టెడ్ మఠం రాచన్నస్వామి, కోశాధికారి వేణు ముద్ర, ఉపాధ్యక్షులు చీల మల్లన్న, వినోద్, డాక్టర్ చంద్రశేఖర్, సుధీర్, డైరెక్టర్లు గడిల అన్నపూర్ణ, పురం రజనీ, పురం కృపాకర్, మాశెట్టి ప్రవీణ్, బచ్చు సత్యనారాయణ, చిలుకూరు నరేందర్, బలరాం రాజు, ముద్ర రాజకుమారి, తంగడపల్లి లక్ష్మణ్, ఎస్బి శరత్, మహీంద్రా కంపె నీకి సంబంధించిన నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆపన్నులకు అండగా సహన సంస్థ

**-ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి కృత్రిమకాలు ఏర్పాటు**

**కొల్చారం, మార్చి 30, ప్రభాతవార్త:** కొల్చారం మండలం కొంగోడ్ గ్రామంలో సహన సంస్థ ఆధ్వర్యంలో బాలలహక్కులు, బాల్యవివాహాలనివారణ, బాలకార్మికత్వం నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో సహన సంస్థ చైర్మన్ సత్యనారాయణ గ్రామంలో మ్యాకల పోచయ్య అనేవ్యక్తి పరిస్థితిని గమనించారు. కొంతకాలం క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో పోచయ్య కుడి కాలు కోల్పోయి, ఒకే కాలు సహాయంతో నడుస్తూ ఇంటిదగ్గరే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని జీవోదయ సంస్థ కోఆర్డినేటర్ మంజుల దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగాస్పందించి పోచయ్యకు కృత్రిమ కాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి దుబ్బగాళ్ల స్వామి, వార్డ్‌మెంబర్ యాన్నారం యాదగిరి, మాజీ వార్డ్‌మెంబర్ స్వామి, దుర్గయ్య, వంజరి ఏగొండ, గణేష్, ఎడ్ల మల్లేశం, దుర్గయ్య పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన చైర్మన్ నాగేష్ శెట్కార్

**నారాయణఖేడ్, మార్చి 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సిపల్ ఇందిరానగర్‌కి చెందిన రిటైర్డ్ అటెండర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు హనుమయ్య ఇటీవల బైక్ పైనుండి పడి కాలు విరిగి, ప్రస్తుతం సంగారెడ్డిలోని గోకుల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ ఆసుపత్రికి స్వయంగావెళ్లి బాధితుడు హనుమయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుమారుడు పరమేష్‌కు ధైర్యం చెప్పి, వైద్యులతోమాట్లాడి, హనుమయ్యకు అత్యుత్తమ వైద్యసేవలు అందించాల్సిందిగా సూచించారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీచేసిన కాంగ్రెస్ నేతలు

**న్యాల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతున్నవారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుకునేందుకు బాధితులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. మండల పరిధిలోని మెటల్‌కుంటలో గ్రామానికి చెందిన కరకంగారి శేఖర్‌కు 60వేలు, ఈ.పాండురంగారెడ్డికి 37వేల5వందలు, హద్నూర్ సునీల్‌కు 25వేలు, హెచ్.బుజ్జమ్మకు 60వేలవిలువగల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండలకాంగ్రెస్ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీసర్పంచి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, సర్పంచి తనయులు, నాయకులు పి.మాణిక్‌రెడ్డి, ఈ.పాండురంగారెడ్డి, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న బాధితులు కాంగ్రెస్‌ప్రభుత్వానికి, అందుకుసహకరించిన మండలకాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు హెచ్‌పివి వ్యాక్సినేషన్

**అల్వాల్, మార్చి 30, ప్రభాతవార్త:** విద్యార్థులకు హెచ్‌పివి వ్యాక్సినేషన్‌ను సోమవారం వైద్యులు ఇవ్వడం జరిగింది. ఓల్డ్‌అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి విచ్చేశారు. పద్నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఈ వ్యాక్సిన్ ప్రభుత్వం అందిస్తోంది. క్యాన్సర్, ఇతర వైరస్‌లనుంచి రక్షణ కలిగిస్తుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శైలజ, అనుఫ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పరులకు హరీష్‌రావు వత్తాసు పలకడం దురదృష్టకరం

**-కోట్లలో అవినీతిని చిన్నతప్పుగా చెప్పడం సమంజసమా?**
**-ఎమ్మెల్యే అవినీతిని బహిర్గతం చేస్తాం!**
**-నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాట శ్రీనివాస్‌గౌడ్

**రామచంద్రాపురం, మార్చి 30, ప్రభాతవార్త:** శాసనసభలో మైనింగ్‌పై జరిగిన చర్చలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి వందలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడితే చిన్నతప్పు అని మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నిండు శాసనసభలో చెప్పడం ఎంతవరకు సమంజసమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఎద్దేవాచేశారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ హరీష్‌రావు నిజాయితీపరుడైతే గూడెం మధుసూదన్‌రెడ్డి మైనింగ్ అవకతవకలపై సిబి సిఐడి విచారణ చేయించాలని డిమాండ్‌చేశారు. స్కామర్లకు, అవినీతిపరులకు, కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ హరీష్‌రావు మాట్లాడటం శోచనీయమని విచారం వ్యక్తంచేశారు. హరీష్‌రావు మంత్రిగా ఉన్నప్పుడే లక్డారంలో అక్రమమైనింగ్ జరుగుతోందని, అప్పటి మైనింగ్ అధికారులు క్లోజర్ లెటర్ ఇవ్వడం నిజంకాదా అని నిలదీశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని క్రషర్లకు దేనికీ సరైన అనుమతులు లేవన్నారు. 2023లో 38క్రషర్లలో ఎన్‌క్రోచ్ చేసుకుని మైనింగ్ చేస్తే అధికారంలో ఉండి మీరేం చేశారని ప్రశ్నించారు. 380కోట్ల మైనింగ్ సంపాదన చిన్నవిషయం లాగా కనిపిస్తోందా? అని పలు అనుమానాలు వ్యక్తంచేశారు. ప్రభుత్వ భూముల్లో వందలకోట్లరూపాయల స్కాం జరిగితే ఏంచేశారని, ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ కోసం 90కోట్ల కుంభకోణంపై ఏంచేశారని నిలదీశారు. ఇంద్రేశం 450 సర్వేనంబర్‌లో 1.12 ఎకరాల భూమి, పోచారం సర్వేనంబర్ 62లో వంద ఇళ్లు, భూకబ్జాలతో వందల, వేలకోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడిన ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అనుచరులపై చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు. పాటిగ్రామంలోని ఆనంద్‌నగర్‌లో ఎమ్మెల్యే మేనల్లుడు జంగారెడ్డి కబ్జాచేసి ప్లాట్ల ఓనర్లపై దౌర్జన్యం చేస్తే హైడ్రా కాపాడింది నిజంకాదా? అన్నారు. ఆరుట్లలో అక్రమమైనింగ్ జరిగినా, అప్పటి బిఆర్‌ఎస్ హయంలో ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అక్రమాలపై సిట్‌వేయాలని డిమాండ్‌చేశారు. తన అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే ఊసరవెల్లి అవతారం ఎత్తుతాడని విమర్శించారు. మాజీసిఎం కుమార్తె మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట కవిత 5నెలలు జైలుజీవితం గడిపినా, బాధపడని హరీష్‌రావుకు గూడెం మధుసూదన్‌రెడ్డికి వత్తాసు పలకడం వెనుక వాటా ఎంతో వెల్లడించాలన్నారు. దేశంలోని మరే ఇతర ఎమ్మెల్యేల వద్ద లేనివిధంగా లక్షగజాల డాక్యుమెంట్లు, కిలోల బంగారం, వేలకోట్ల ఆస్తుల పత్రాలను ఈడి అటాచ్‌చేసిందని గుర్తుచేశారు. పాసుపుస్తకాలు ఇప్పిస్తామని 117మంది రైతులవద్ద ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అనుచరులు డబ్బులు వసూలు చేశారన్నారు. 2026లో ఉన్న ఆస్తులపై విచారణ చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఆంధ్రాపార్టీ అని అప్పట్లో వైఎస్‌ఆర్ సిపి ర్యాలీని అడ్డుకున్న బిఆర్‌ఎస్‌నేతలపై లాఠీఛార్జీ చేయించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి హరీష్‌రావు మద్దతు పలకడం తెలంగాణ ప్రజలను అవమానించడం కాదా అని అన్నారు. సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీభ్రమరాంబికమల్లికార్జున దేవాలయం చైర్మన్ బైసా సుధాకర్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు శశిధర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, చంద్రారెడ్డి, రవీందర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి ఇంటీరియర్ వర్క్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు

**జిన్నారం, మార్చి 30, ప్రభాతవార్త:** బొల్లారం 272 డివిజన్ పరిధిలోని వైఎస్‌ఆర్‌కాలనీ గండిగూడెం రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీసాయి ఇంటీరియర్ వర్క్స్ కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం బిజెపి బొల్లారం పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగావిచ్చేసి, రిబ్బన్ కట్‌చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ఇలా స్వయం ఉపాధి రంగాల్లో రాణించడం అభినందనీయం. సాయి ప్రారంభించిన ఈ ఇంటీరియర్ ఆఫీస్ దినదినాభివృద్ధిచెందాలని, అత్యాధునికడిజైన్లతో వినియోగదారుల మనసు గెలుచుకుంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సాయి కుటుంబానికి ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి కుటుంబసభ్యులు, ఆత్మీయమిత్రులు, నాయకులు పాల్గొన్నారు.

## రామమందిరం వద్ద ఘనంగా కుస్తీ పోటీలు



కుస్తీ పోటీలు జరుగుతున్న దృశ్యం

**నారాయణఖేడ్, మార్చి 30, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సిపల్‌పరిధిలోని అత్యంతశక్తివంతమైన శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి జాతర సందర్భంగా ఆలయప్రాంగణంలో ఘనంగా కుస్తీ పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన నియోజికవర్గ బిసి సెల్ అధ్యక్షులు సాయిలుపటేల్, మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద, మహేందర్, మేఘరం, కన్నయ, పాండు, సునీల్, సాయిచరణ్, నీలేష్, రమేష్, సత్యం, దత్తు, కమిటీసభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలు ఉదయం 9గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం విరామం అనంతరం తిరిగి సాయంత్రం 4గంటల వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని నిర్వాహకులు కోరారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



పోలీసుల అదుపులో మాజీ సర్పంచుల దృశ్యం

**చిలిపిచెడ్, మార్చి 30, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల పెండింగ్ బిల్స్ చెల్లించాలి అని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన చిలిపిచెడ్ మండల మాజీసర్పంచులు గోపాల్‌రెడ్డి, యదగిరి, స్వరూపవిట్టల్‌లను పోలీసులు హౌస్‌అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీసర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, త్రాగునీరు, వీధిదీపాలను, పారిశుధ్యపనుల, చెత్తసేకరణకు ట్రాక్టర్ డీజిల్ కోసం మాజీసర్పంచులు వారి సొంతనిధులు ఖర్చుపెట్టి ప్రజల సమస్యలను తీర్చడం జరిగింది. కావున ప్రభుత్వ వెంటనే పెండింగ్ బిల్స్ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈసందర్భంగా చిట్కుల్ మాజీసర్పంచి గోపాల్‌రెడ్డి, రామ్‌దాస్‌గూడా మాజీసర్పంచి యాదగిరి, గౌతాపూర్ మాజీసర్పంచి స్వరూప విట్టల్‌లను పోలీసు సిబ్బంది ముందస్తుగా అరెస్టుచేసారు.

## చైర్మన్ నాగేష్ శెట్కార్‌కు ఘనసన్మానం

**నారాయణఖేడ్, మార్చి 30, ప్రభాతవార్త:** సంగారెడ్డి కోర్ట్ ప్రాంగణంలో ఖేడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నాగేష్ శెట్కార్‌కు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా పిపి చంద్రశేఖర్‌పటేల్, బసవరాజ్‌పాటిల్, వైద్యనాథ్ పాటిల్, సంజీవరెడ్డి, వెంకట్‌రాములు తదితర అడ్వకేట్లు పాల్గొని చైర్మన్‌ని అభినందించారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి చారిత్రాత్మక బిల్లు

**-టిపిసిసి సభ్యులు శంకరయ్యస్వామి**

**నాగల్‌గిద్ద, మార్చి 30, ప్రభాతవార్త:** వయోవృద్ధుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకంగా ఉన్నాయని టిపిసిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు శంకరయ్యస్వామి ఆనందం వ్యక్తంచేశారు. సోమవారం మండల పరిధిలోని మోర్గిగ్రామంలో శంకరయ్యస్వామి స్థానికవిలేకరులతో మాట్లాడుతూ, సమాజంలో పలువురు ఉద్యోగులు తమ వృద్ధతల్లిదండ్రులను పట్టించుకుంటున్నపాపాన పోవడంలేదని, వయోవృద్ధులు తమ చివరి ప్రయాణంలో అవస్థలు పడకుండా ఉండేందుకు ఉద్యోగుల వేతనం నుంచి 15శాతం డబ్బులను తల్లిదండ్రుల ఖాతాలో క్రెడిట్ అయ్యేలా బిల్లును తీసుకువస్తున్నారన్నారు. భారత దేశ చరిత్రలో ఇలాంటి బిల్లు తీసుకురావడం తొలిసారని, అందుకు సాహసోపేత నిర్ణయంతీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శంకరయ్యస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ

**నర్సాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలపరిధిలోని ఆవంచగ్రామంలోని ఎస్సీకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఎల్లమ్మ దేవాలయాల నిర్మాణానికి సోమవారం గ్రామ మాజీసర్పంచి కరుణాకర్, గ్రామపెద్దలు భూమిపూజచేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు మల్లారెడ్డి, విజయ్‌కుమార్, శివ, రాములు, నర్సింలు, దుర్గయ్య, లక్ష్మయ్య, బిక్షపతి, రత్నయ్య, మల్లేశం, పెంటయ్య, పోచయ్య, నవీన్, సుగుణ, మానెమ్మ, మణిమాల, యాదమ్మ, లావణ్య పాల్గొన్నారు.

## మహిళల్లో అక్షరాస్యత పెంపునకు ఉల్లాస్

**-ఎపిఎం సంగమేశ్వర్**

**నర్సాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** చదువుకోని మహిళలకు అక్షరజ్ఞానం పెంపొందించేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఎపిఎం సంగమేశ్వర్ అన్నారు. మండలవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళలకు మూల్యాంకనపరీక్షలో భాగంగా మండలపరిధిలోని చిప్పల్‌తుర్తిగ్రామంలో నిర్వహిస్తున్న మూల్యాంకన పరీక్షాకేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిఎం సంగమేశ్వర్ మాట్లాడుతూ భారతప్రభుత్వ విద్య, అక్షరాస్యత మంత్రిత్వశాఖద్వారా నిర్వహించబడుతున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల పేరుతో మహిళలకు మూల్యాంకన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదువుకోని మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడానికి ఉల్లాస్‌కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈమేరకు వాలంటీర్లద్వారా చదువుకున్న మహిళలకు మూల్యాంకన పరీక్షను మండలవ్యాప్తంగా అన్ని గ్రామసంఘాల్లో నిర్వహించామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని చిప్పల్‌తుర్తిగ్రామంలో నిర్వహించిన పరీక్షాకేంద్రాన్ని ఎపిఎం సంగమేశ్వర్ సందర్శించి సంతృప్తి వ్యక్తంచేశారు.

## పేద రోగుల సహాయకులకు అన్నదానం

**అఫ్జల్‌గంజ్, మార్చి 30, ప్రభాతవార్త:** అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యంకోసం వచ్చిన పేదరోగులకు ఉచితంగా అన్నదానం చేశారు. ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 400 మంది పేదరోగులకు ట్రస్ట్‌చైర్మన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదానంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల నుంచి వచ్చే పేదరోగులకు ప్రతినెల మూడువారాలపాటు అన్నదానం చేయడం, ముఖ్యంగా ముజీబ్ తల్లిదండ్రుల పేరిట అన్నదానం చేయడం పట్ల సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ హైదరాబాద్‌జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కార్యనిర్వాహకఅధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఖాలేద్ అహ్మద్, శంకర్, ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి యూనిట్ శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి సర్కిల్56లో ప్రజావాణి కార్యక్రమం

**కొంపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** కొంపల్లి సర్కిల్56 కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ ఎన్.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజలు తమసమస్యలు, అభ్యర్థనలు ప్రత్యక్షంగా తెలియజేసేందుకు అవకాశం కల్పించారు. ఈసందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ప్రజావాణి ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు పంపించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కొంపల్లి సర్కిల్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

**కొంపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పింకేష్‌కుమార్ కొంపల్లి సర్కిల్56 పరిధిలో సోమవారం పర్యటించి శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సాయిబాబానగర్, రాజీవ్‌గృహకల్ప ప్రాంతాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను సమీక్షించారు. ప్రత్యేకంగా కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్ వ్యర్థాల ఎత్తివేతపై దృష్టి సారించిన కమిషనర్, అవి సమయానికి పూర్తిగా తొలగించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పనుల పురోగతిని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని, సిబ్బంది క్రమంతప్పకుండా ఫీల్డ్‌లో పనిచేయాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డీఈఈ తిరుపతి, ఏఈ కృప, శానిటేషన్ సూపర్వైజర్ కె.పోతారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చార్మినార్ వద్ద స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమం

**చార్మినార్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక ప్లాన్‌లో భాగంగా చార్మినార్ వద్ద హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా టూరిజం అధికారి ఎస్.ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమం జరిగింది. చార్మినార్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా టూరిజం అధికారి ఎస్.ప్రభాకర్, అంజయ్య, వేణు, అక్షయ్, స్వెచ్‌కో సిబ్బంది, చార్మినార్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసిని బలోపేతం చేయాలి : ధనలక్ష్మి

**బేగంబజార్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్‌గా డాక్టర్ ధనలక్ష్మిని నియమించారు. ఈమేరకు గాంధీభవన్‌లో కార్యాలయంలో ఓబిసి కన్వీనర్‌గా నియమితులైనడాక్టర్ ధనలక్ష్మిని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బద్దంసతీష్‌గౌడ్, జిల్లా యువజనకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నవీన్‌గౌడ్, అనిష్, ఆనంద్, శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు.

## గోపినగర్‌లో జిల్లాస్థాయి కుస్తీపోటీలు

**-రాష్ట్రస్థాయి కుస్తీపోటీలకు 18మంది ఎంపిక**

**శేరిలింగంపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:** రంగారెడ్డిజిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లాస్థాయి అండర్20 పురుషులు, మహిళల కుస్తీపోటీలు ఘనంగా నిర్వహించారు. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈపోటీల్లో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీస్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్‌బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్‌సింగ్, అభిషేక్, జయకిషన్‌యాదవ్, సోమనాథ్‌రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిది, రోమన్-గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధకేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా, దనుంజయ్, సందీప్, చరణ్, సంపత్‌కుమార్, దీప్ సింగ్, రవికిరణ్, అభిరామ్‌రెడ్డిలు మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరందరూ ఏప్రిల్ 2వ తేదిన కామారెడ్డిలో జరుగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్, బిఆర్‌ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జి రవికుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ ఆశోక్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణగౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి, మూల వెంకటేశ్‌గౌడ్, దుర్గం వీరేశంగౌడ్, విజయ్‌కుమార్ రెడ్డి, కాటా నరసింహాగౌడ్, కొమరగొని వెంకటేశ్‌గౌడ్, పుట్ట వినయ్ కుమార్, బెజగం కేశవులు, లీలానంద్‌గౌడ్, గోపాల్‌యాదవ్, కలివేముల వీరేశంగౌడ్, పుట్ట శ్రీకాంత్‌గౌడ్, గఫూర్, పవన్‌గౌడ్, నర్సింహా తదితరులు పోటీల్లో విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. లింగంపల్లిలో జిల్లాస్థాయిపోటీలు నిర్వహించిన తుల్జాభవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చమోళ్ల పాండుగౌడ్, అరవింద్‌గౌడ్, మోహన్ గౌడ్, రోషన్‌గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో రంగారెడ్డిజిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్‌సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్‌కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంబర్, నవీన్, ప్రకాశ్‌సింగ్, బస్తీవాసులు పాల్గొన్నారు.

## గ్రూపు-1 అధికారుల నియామకంపై వైద్యుల సంఘం తీవ్ర ఆగ్రహం

**గోషామహల్, మార్చి 30, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం(టిజిజిడిఎ) ఉస్మానియావిభాగం సంఘం ప్రభుత్వవిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిపాలన నియంత్రణకోసం గ్రూప్-1 అధికారులను నియమించే ప్రభుత్వ ప్రతిపాదనపై ప్రభుత్వ సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎఓ) పోస్టులు గ్రూప్‌వన్ సమానస్థాయిలో ఉన్నట్లు తెలిపారు. వీటికి అదనంగా మరొక గ్రూపువన్ అధికారులను ప్రవేశపెట్టడం వలన పరిపాలన వ్యవస్థలో తీవ్ర గందరగోళం ఏర్పడిందన్నారు. ద్వంద్వపరిపాలన వ్యవస్థలు ఏర్పడి, ఆసుపత్రి నిర్వహణకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రభుత్వవైద్యుల సంఘం భావిస్తుందని అన్నారు. నామమాత్రపు హోదాలకు పరిమితం చేయడం వలన క్షేత్రస్థాయి అనుభవంలేని అధికారులను పూర్తిస్థాయి బాధ్యతాయుతమైన రోగి సేవల విభాగానికి అధికారులను నియమించడం వలన ఆసుపత్రి పనితీరు సామర్థ్యంపై తీవ్రప్రభావం పడుతుందని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులసంఘం అధ్యక్షులు డాక్టర్ ఎ.కృష్ణారెడ్డి, జనరల్ కౌన్సిల్ డాక్టర్ పల్లం ప్రవీణ్‌లు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో గ్రూపు అధికారులను నియమించవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తిచేశారు.

## నలుగురు డ్రగ్ పెడ్లర్లు అరెస్టు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని కెపిహెచ్‌బి ప్రాంతంలో డ్రగ్స్ విక్రయిస్తున్న నలుగురు డ్రగ్ పెడ్లర్లను పోలీసులు అరెస్ట్‌చేశారు. పోలీసుల వివరాల ప్రకారం జేఎన్టీయూమెట్రోస్టేషన్‌సమీపంలోని రత్నదీప్ సూపర్‌మార్కెట్ వద్ద మత్తుపదార్థాలు అమ్ముతున్నారన్న పక్కాసమాచారంతో శేరిలింగంపల్లి ఎస్‌ఓటి పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారివద్ద నుంచి 9 ఎల్‌ఎస్‌డి స్టాంపులు, 4గ్రాముల ఎండిఎంఎ, 150 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అదనంగా 3 మొబైల్ ఫోన్లు, 3 టెస్ట్ కిట్లు, ఒక యాక్టివా వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేశారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, తదుపరి విచారణ కోసం కెపిహెచ్‌బి పోలీసులకు అప్పగించారు.

## కూకట్‌పల్లిలో లారీ బోల్తా డ్రైవర్ నిద్రమత్తే కారణమా?

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 30, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున ప్రమాదం చోటుచేసుకుంది. డివైడర్‌ను ఢీకొన్న లారీ బోల్తాపడడంతో స్థానికంగా కలకలంరేగింది. పోలీసుల చెప్పిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌నుంచి ఎర్రగడ్డకు చెరుకులోడుతో వెళ్తున్న లారీ తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తులో ఉండడమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదసమయంలో లారీలో డ్రైవర్‌తోపాటు మరో ఇద్దరు ఉండగా, వారికి స్వల్పగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను సర్దుబాటు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## సూరారంలో ఉరివేసుకుని వ్యక్తి మృతి

**-కుటుంబ కలహాల నేపథ్యంలో ఘటన**

**జీడిమెట్ల, మార్చి 30, ప్రభాతవార్త:** సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఉరివేసుకుని మృతిచెందిన ఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన పట్నం వెంకటేష్ (53), కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య అమృత (43), ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తెకు ఇప్పటికే వివాహం కాగా, కుమారుడు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్య ఫిర్యాదు ప్రకారం, వెంకటేష్‌కు మద్యపానం అలవాటు ఉండి తరచూ ఇంటికివచ్చి గొడవలు పెట్టడం, మాటలతో దూషించడం, శారీరకంగా దాడిచేయడం జరుగుతుండేది. 29-03-2026న కూడా ఉదయం నుంచి మద్యం సేవించి భార్యపై వేధింపులకు పాల్పడినట్లు పేర్కొంది. ఈ పరిస్థితిని భరించలేక ఆమె తన అక్క చంద్రకళతో మాట్లాడగా, ఆరాత్రి అక్క ఇంట్లో ఉండాలని సూచించింది. దీంతో ఆమె శివాలయంనగర్‌లోని అక్క ఇంటికి వెళ్లింది. అదేరోజు రాత్రి సుమారు 11:10 గంటలకు ఇంటికి వచ్చిన కుమారుడు తలుపులు లోపలనుంచి మూసి ఉండటాన్ని గమనించి లోపలికివెళ్లి చూడగా, తన తండ్రి సీలింగ్ ఫ్యాన్‌కు తాడుతో వేలాడుతూ కనిపించాడు. వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి కిందకుదించి సీపీఆర్ చేసి మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ప్రకటించారు. మృతుడిభార్య తనభర్త మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని పోలీసులకు తెలిపింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళనం

**అల్వాల్, మార్చి 30, ప్రభాతవార్త:** అల్వాల్‌లో హిందూ సమ్మేళనం ఘనంగాజరిగింది. పట్టణంలోని పౌరులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పంజాబీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా స్వామి స్థితప్రజ్ఞానందస్వామి, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు రాకాలోకం యూట్యూబర్ రాకా సుధాకర్, ఇతరప్రముఖులు విచ్చేశారు. రామాయణం, మహాభారతకాలం నుంచే హిందూధర్మానికి వ్యతిరేకంగా పనిచేసే రాక్షస మనస్తత్వం ఉన్న వ్యక్తులు ఉన్నారని, ఇప్పటికీ అదే కొనసాగుతోందని స్థితప్రజ్ఞానందస్వామి పేర్కొన్నారు. ధర్మానికి వ్యతిరేకంగా ఉన్న శక్తుల పట్ల హిందూ సమాజం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలో అవసరమైన పరివర్తన గురించి రాకా సుధాకర్ వివరించారు. సమ్మేళనంలో హిందూ చారిత్రాత్మక అంశాలతో పాటుగా సాంస్కృతిక వైభవం కనిపించింది.



పోలీసు అదుపులో మాజీ సర్పంచ్

## మాజీ సర్పంచ్‌ల బిల్లులు వెంటనే చెల్లించాలి

**తొగుట, మార్చి 30, ప్రభాతవార్త :** సోమవారం ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్‌ల రాష్ట్ర జెఏసి కార్యదర్శి బొడ్డు నరసింహులు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 30 నెలలు కావస్తున్నా పాత సర్పంచ్‌ల బిల్లులు చెల్లించకపోవడం సరికాదన్నారు. ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండగా మాజీ సర్పంచ్‌లను అర్ధరాత్రి నుంచి అరెస్టు చేయడం తగదన్నారు. ప్రజాపాలన అంటే 30 నెలలో 30 సార్లు మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడమే ప్రజాపాలన అని ప్రశ్నించారు. 2023-24, 2024-25 సంవత్సరాలకు 640 కోట్ల బిల్లులు విడుదల చేయగా మాజీ సర్పంచ్‌లకు ఎటువంటి బిల్లులు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మాజీ సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్యలకు ఒడిగట్టే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సర్కార్ వెంటనే స్పందించి మాజీ సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించాలన్నారు. బిల్లులు చెల్లించకుంటే మాజీ సర్పంచ్‌ల ఉసురు ప్రభుత్వానికి తగిలి గత ప్రభుత్వానికి పట్టినగతే పడుతుందన్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్‌కు గుణపాఠం తప్పదన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

## మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు షురూ



ధాన్యం కొనుగోలు టోకెన్లను అందిస్తున్న దృశ్యం

**తొగుట, మార్చి 30, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నలు, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఎంపిసి చైర్మన్ చెరుకు విజయరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలుచేసి మద్దతుధరను చెల్లిస్తుందన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన సిఎం సహాయ నిధి లబ్ధిదారులకు రూ.289500 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు భరత్‌తేజ, అక్కెం స్వామి, భూపాల్‌రెడ్డి, సిద్ది సేనారెడ్డి, మల్లారెడ్డి, ముక్కెర కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో చెత్త విభజనపై అవగాహన



చెత్త విభజనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** ప్రజలు తడి, పొడి చెత్తలను ఇంట్లోనే వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీకుమారయ్య అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 10వ వార్డులో చెత్త విభజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి వాహనానికి అందించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని, ప్లాస్టిక్ బదులుగా మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వినియోగించాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ సావుల మంజుల, పర్యావరణ అధికారి రవికుమార్, ఎమ్ఎమ్ ఇందిరా, జేసీల్ ఫౌండేషన్ సూపర్‌వైజర్ నవీన్, వార్డ్ ఆఫీసర్ బూరుగు రవి, ఆర్పీ పద్మ, ఉమ్మెంతి టీచర్, ఆశా వర్కర్, జవాన్ ప్రభాకర్ ఉన్నారు.

## హుస్నాబాద్‌లో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహాధర్నా



హుస్నాబాద్‌లో మహాధర్నాలో పాల్గొన్న విద్యుత్ కార్మికులు

**హుస్నాబాద్ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్, అన్‌మాండ్ డిస్ట్రిబ్యూషన్, పీస్ రేట్, ఎస్‌పీఎం, స్టోర్ అమాలీస్ కార్మికులు, సిబ్బందితోపాటు విద్యుత్ కార్మికులు సోమవారం విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న 19 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు, రెగ్యులర్ విద్యుత్ ఉద్యోగులకు ఉన్నట్లే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎపిఎస్‌ఈపి సర్వీస్ రూల్స్ అమలుచేస్తూ విద్యుత్ శాఖలో జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్, జూనియర్ అసిస్టెంట్ వంటి పోస్టుల్లో ఆర్టిజన్ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. మహాధర్నాలో హుస్నాబాద్ డివిజన్ జేఏసీ చైర్మన్ కాశాబోయిన అశోక్, కన్వీనర్ నీలి రాజేందర్, శ్రీధర్, ఉమ్మడి మెదక్ జిల్లా కోచైర్మన్ గొర్ల కుమార్ యాదవ్, ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరీ తాడెం కుమార్, ఉమ్మడి జిల్లా నాయకులు సదాకర్, హరీష్ గౌడ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

**కొండాపూర్, మార్చి 30 ప్రభాతవార్త :** కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలో కంపెనీలకోసం బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేనెం.22లో 310 ఎకరాలు ప్రభుత్వం గతంలో 50 సంవత్స రాల కిందట కొంతమంది రైతులకు అస్సైన్మెంట్ భూమిని పంపిణీ చేయడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ భూమిని సాగు చేసుకుంటున్నారు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్‌సింగ్ ఎకరా అరెకర భూమి ప్రతి రైతుకు ఇవ్వడం జరిగింది. రైతులు సర్వేచేసి మా భూమిని మాకు చూపెట్టమని ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. గత ప్రభుత్వం ధరణి తీసుకు వచ్చి కొత్త బుక్కులు ఇవ్వలేదు. మీ సేవ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు పెట్టుకొని గత కలెక్టర్‌కు, ఎమ్మార్వోలకు, ఆర్డీవోలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినా ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోకుండా ఇప్పుడు ఆ భూమిని కంపెనీల పేరుతో లాక్కోవడం సరైంది కాదన్నారు. ఒకవేళ తీసుకోవాల్సి వస్తే 2013 చట్ట ప్రకారం భూమికి భూమి చెట్టుకు చెట్టు ప్రతి కుటుంబానికి గవర్నమెంట్ జాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములను తీసుకోవడానికి ఈరోజు గ్రామానికి తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ అధికారులు రావడం జరిగింది. రైతులు బలవంతంగా మా భూములు తీసుకోవద్దని నినదించడంతో అధికారులు వెనుదిరిగారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.రాజయ్య, కమిటీ సభ్యులు బాబురావు, నాయకులు సందీప్, వార్డ్‌మెంబర్ సంజీవులు, సిద్దయ్య, పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### తహసీల్దార్ సహదేవ్



మాట్లాడుతున్న అధికారులు

**చిలిపిచెడ్, మార్చి 30 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మేరకు మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల స్థాయిలో రెవెన్యూ పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసుకొని ఇసుక అక్రమ రవాణా వాహనాలు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సహదేవ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మొబైల్ టీం ఆక్టివేట్‌లో చురుకుగా పనిచేయాలన్నారు. ఇందులో భాగంగా పంచాయతీ సెక్రెటరీలు మొబైల్ టీంలో లాగిన్ అయ్యి ఇందిరమ్మ ఇళ్లను గుర్తించి ప్రతి ఒక్క ఇందిరమ్మ లబ్ధిదారుకు నర్సాపూర్ సాండ్ బజార్లో ఇసుకను ఇప్పిచ్చేందుకు ఆన్‌లైన్‌లో నర్సాపూర్ ఎమ్మార్వోకు లాగిన్ అయ్యి టోకెన్ సిస్టం ద్వారా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు సాండ్ బజార్లో ఇసుకకు ప్రభుత్వం తరఫున టోకెన్ ఇప్పించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులది సాండ్ బజార్లో ఇసుకకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.1193 ఉంటుందని లబ్ధిదారులకు తెలియజేసి ప్రతి పేమెంటు ఆన్‌లైన్‌ద్వారా చేయాలని చెప్పారు. సాండ్ బజార్ నుండి ఇసుకను తరలించేందుకు లబ్ధిదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. మంజీర పరివాహక ప్రాంతమైన గ్రామాలలోని కొందరు తప్పనిసరిగా మంజీర వాగులోని ఇసుకను వాడతామంటే బేషరతుగా వారిని ఖండించి నదిలోని ఇసుక ఇంటి నిర్మాణలకు పనికిరాదని గుర్తు చేయాలి లేనియెడల మంజీరా వాగులోని ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తప్పవని మంజీర పరివాహక గ్రామాల ప్రజలకు గుర్తుచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రశాంత్, ఆర్ఐ సునీల్, ఇన్‌చార్జి ఎంపీఓ తిరుపతి, ఎస్సై నర్సింలు, ఏపీఎం శ్యామ్‌కుమార్, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## రైతులకు ప్రభుత్వం ఒరగబెట్టిందేమిలేదు

**మిరుదొడ్డి, మార్చి 30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు నంట బాపురెడ్డి, పోలీసు రాజులు అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వామన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించడంతో పూర్తిగా విఫలమవుతుందన్నారు. బిఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నంత కాలం రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకొని ఆదుకుందన్నారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పడం తప్ప రైతులకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. రైతులకు యూరియా కొరతరాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రధానమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** సామాన్య ప్రజలపై భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించడంతో పట్టణంలో సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్‌యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్ అధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచమంతా ఇంధన సంక్షోభంతో అల్లాడుతుంటే.. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచి సామాన్యులపై పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గించారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, మన్నె నిరంజన్ దాసు, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గుండం శంకర్, జిల్లా కార్యదర్శి బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, నాయకులు రాజు, ఎరుకల యాదగిరి, దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, మార్చి 30, ప్రభాతవార్త :** మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో మన్ కీ బాత్ 132వ ఎపిసోడ్ ప్రత్యక్ష ప్రసారాన్ని బూత్ నంబర్ 196 పెద్ద చింతకుంటలో ప్రమోద్ యాదగిరి నివాసంలో ఏర్పాటుచేసిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మన్ కీ బాత్ వీడియోను వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్‌తోపాటు బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, నాయకులు నారాయణరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు నీలి నాగేష్, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రసారమవుతున్న మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ బాలు, యాదగిరి, నాగేష్‌గౌడ్ ఉపాధ్యక్షుడు సంజీవులు, సాయి, చారి, మల్లేశం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న బిజెపి నాయకులు





నగదు బహుమతి అందుకుంటున్న దృశ్యం

## రామంచ విద్యార్థికి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

**చిన్నకోడూరు, మార్చి 30, ప్రభాతవార్త :**
రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో రామంచ ఉన్నత పాఠశాల విద్యార్థి బ్లేస్సి ప్రథమ బహుమతి సాధించింది. రాష్ట్ర స్థాయి భాషా ఉపాధ్యాయ సంస్థ ఈనెల 29న హన్మకొండలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చక్రవర్తుల శ్రీనివాస్, కడియం కావ్య, వరంగల్ డిఈవో రంగయ్య నాయుడి చేతుల మీదుగా బ్లేస్సి రూ.2 వేల నగద బహుమతి, ప్రశంసా పత్రం, మెమోంటో, శాలువాతో ఘనంగా సత్కారించారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బ్లేస్సి బహుమతి సాధించడం పట్ల హెచ్ఎం సత్తవ్వ, ఉపాధ్యాయులు భాస్కర్, మల్లయ్య, నరేందర్, భవాని, శ్రీనివాస్, నిర్మల, జమున, సాయి విద్యార్థిని అభినందించారు.

## నర్సాపూర్‌లో తై బజార్ వేలం

### రూ. 33 లక్షల 12 వేలు పలికిన సంత

**నర్సాపూర్, మార్చి 30, ప్రభాతవార్త :** 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీరాజుయాదవ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ తైబజార్, పశువుల సంతకు సంబంధించిన బహిరంగ వేలం పాటను నర్సాపూర్ పుర ప్రముఖుల సమక్షంలో నిర్వహించారు. ఈ బహిరంగ వేలం పాటలో తై బజార్‌ను బహిరంగ వేలంలో 33 లక్షల 12 వేలకు అత్యధికంగా వేలం పాట పాడిన నర్సాపూర్ పట్టణానికి చెందిన కోల సందీప్ తైబజార్‌ను దక్కించుకున్నారు. కాగా పశువుల సంత వేలం పాటకు నిర్ణీత ధర రానందున వాయిదా వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ తై బజార్ వేలంపాట నిర్వహించగా 33 లక్షల 12 వేలకు సందీప్ అనే వ్యక్తి పాట పాడి దక్కించుకున్నట్లు తెలిపారు. గతంలో కంటే తైబజార్ వేలం రెండు లక్షలు అదనంగా వచ్చిందని తెలిపారు. అదేవిధంగా పశువుల సంతకు నిర్ణయించిన ధర రానందున వాయిద వేయగా తిరిగి మరల వేలంపాట నిర్వహించనున్నట్టు ఆయన తెలి పారు. వేలం పాట నిర్వహించే తేదీని తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్, నాయకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అరెగూడెంలో మేకల సంత వేలం

### రూ. 61.500కు దక్కించుకున్న కర్రె నర్సింలు

**వెల్దుర్తి, మార్చి 30, ప్రభాతవార్త :** మండలంలోని ఆరెగూడెం గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచ్ హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మేకల సంత వేలం వేయడం జరిగింది. వేలంలో రూ. 61.500కు కర్రె నర్సింలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకకు ఆన్‌లైన్ ద్వారా

## అనుమతులు పొందాలి : తహసీల్దార్

**వెల్దుర్తి, మార్చి 30, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కోసం ఆన్లైన్ ద్వారా అనుమతులు పొందాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఇల్లు. ఇతరుల ఇండ్ల నిర్మాణం కోసం ఆన్లైన్ ద్వారా ఇసుకను పొందాలని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ సర్పంచులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ ఫస్ట్ నుండి ఆన్లైన్ ద్వారా ఇసుకను ఫోన్లోని యాప్‌ని డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. తద్వారా గ్రామ కార్యదర్శులు అందుకు అనుమతులు ద్వారా ఇసుక పొందాలన్నారు. ప్రస్తుతం గతంలోలాగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రైవేట్‌గా ఇల్లు కట్టుకునేవారు ఆన్లైన్లో ఎవరికి వారి రేటును నిర్ధారించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమిస్తే తరలించడానికి ప్రయత్నించిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో ఉమాదేవి. ఇరిగేషన్ ఏయ్ ఆర్ ఐ నర్సింగ్ యాదవ్. గ్రామ కార్యదర్శులు. ఆదర్శ. నరసింహారెడ్డి, రంగారెడ్డి. యాదమ్మ, కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు

# బస్టాండ్‌లో ప్రయాణికులకు భద్రత కల్పించాలి

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జున్‌రెడ్డి

**హుస్నాబాద్ టౌన్, మార్చి 30, ప్రభాతవార్త**
హుస్నాబాద్ బస్టాండ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుతూ బస్టాండ్ కంట్రోలర్ లకావత్ హరికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ బస్టాండ్‌లో ప్రయాణికులు తరచూ దొంగతనాలకు గురవుతున్నారని, బస్టాండ్‌లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ప్రయాణికుల సెల్‌ఫోన్లు, పర్సులు, బ్యాగులు తరచూ దొంగతనానికి గురవుతున్నాయన్నారు. గతంలోనూ అనేకసార్లు ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ ఇప్పటివరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గమైన హుస్నాబాద్ బస్టాండ్‌లో కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. హుస్నాబాద్ బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, దొంగతనాలు అరికట్టేందుకు వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ ఆధునీకరణ పేరుతో సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, పాత నిర్మాణానికి రంగులు వేసినట్లే చేసి హంగులు హార్భాటాలు చేసినట్లు మాత్రమే ఉందని ఆరోపించారు. బస్టాండ్‌లో కనీసం ఫ్యాన్లు కూడా సరిగా పనిచేయని పరిస్థితి ఉందని, ప్రయాణికుల భద్రత బాధ్యత తీసుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటున్నప్పటికీ, ఆచరణలో మాత్రం కనిపించడం లేదని విమర్శించారు. హుస్నాబాద్ బస్టాండ్‌లో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, సెక్యూరిటీని పెంచి ప్రయాణికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాస శ్రీనివాస్, బొజ్జ హరీష్, కందుకూరి సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని బస్టాండ్ కంట్రోలర్ లకావత్ హరికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం



పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

## పెండింగ్ బిల్లులు చెల్లించమంటే నిర్భందిస్తారా

### మాజీ సర్పంచ్‌ల ఆవేదన

**చిన్నకోడూరు, మార్చి 30, ప్రభాతవార్త :** గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని గంటలతరబడి స్టేషనలో నిర్బంధించడం సరికాదని మాజీ సర్పంచ్‌లు కాముని ఉమేష్‌చంద్ర, దుర్గం పర్శరాములు, అంజనేయులు అన్నారు. ఛలో అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యగా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని సోమవారం పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన మాజీ సర్పంచ్‌లకు బిల్లు చెల్లించకుండా ఆరిగోస పెడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు ఉసురు తగులుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కన బెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రాక్షస పాలన సాగిస్తుందన్నారు. మాజీ సర్పంచ్‌లకు వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే పెద్దఎత్తున్న ఆందోళనలు చేస్తామన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి పాటుపడదాం

### మై భారత్ ప్రోగ్రాం అధికారి కిరణ్‌కుమార్

**సిద్దిపేట రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మై భారత్ కార్యాలయంలో సోమవారం అంతర్జాతీయ జీరో వేస్ట్ డే సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ రూపొందించిన ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం అనే కరపత్రాన్ని మై భారత్ జిల్లా ప్రోగ్రాం అధికారి జి.కిరణ్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణ కోసం అందరం పాటుపడుదామన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులకు, ప్రజలకు రెండు దశాబ్దాలుగా ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యువ జ్యోతియూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బొంతల సత్యనారాయణ, సంకల్ప సంస్థ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మెరుగు కనక రాజు, దొమ్మాట రాజు, కొమురవెల్లి స్వాతి, సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లిలో పౌరహక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న మర్కుక్ ఎస్ఐ దామోదర్

**మర్కుక్, మార్చి 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లిలో సోమవారం ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని స్థానిక సర్పంచ్ కవిత రాంమోహన్‌రెడ్డి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పౌర హక్కులు, బాధ్యతలపై వివరించారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకొని చట్టాలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమై తమ హక్కులను పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, కార్యదర్శి వికాస్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆర్టిజన్ కార్మికులు

**గజ్వేల్ టౌన్, మార్చి 30 (ప్రభాతవార్త):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని 400 కెవి సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన నిరసనలో భాగంగా సోమవారం వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ విద్యార్హత ఆధారంగా తమకు ఏపిఎస్‌ఈబి రూల్స్ ప్రకారం కన్వర్షన్ ఇవ్వాలని విద్యుత్ యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని కార్మికులు హెచ్చరించారు. అప్పటివరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు మెదక్ శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్, జైపాల్, మోహన్, రవి, రమేష్, యాదగిరి, చంద్రం, గోపాల్, జుబేర్‌పాషా, హరీష్, నర్సింలు, కృష్ణమూర్తి, బాబు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మారెడ్డిగూడెంలో చలివేంద్రం ప్రారంభం

**చౌటకూరు, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలో సోమవారం పంచాయితీ పాలక వర్గం ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు కిట్లను అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్‌నాయక్, ఉప సర్పంచ్ రజిని గోపాల్, పంచాయితీ కార్యదర్శి నరేష్, అంగన్‌వాడి టీచర్ గీత, పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, మాజీ ఎంపిటిసి సభ్యులు సుదర్శన్, రఘునాయక్, పోసానిపేట ఉప సర్పంచ్ జి రమేష్, రాజ్‌కుమార్, అరుణ్ నాయక్, సర్వన్ నాయక్, రాజు, వసంత్, సురేష్, సంగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్‌లో మహిళలకు అక్షరాస్యత పరీక్ష

**సిర్గాపూర్, మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఖాజాపూర్‌లోని అంగన్‌వాడికేంద్రంలో 30 మందికి అక్షరాస్యత పరీక్ష నిర్వహించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకం ద్వార అమ్మకు అక్షర పరీక్షను ఐకెపి సిసి సుజాత, దుర్గయ్యల పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో పరీక్ష కేంద్రం పరిశీలకులు మహేశ్వరి, సర్పంచ్ వార్ల రమ్య, ఎపిఎం సరితలు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు కొనసాగుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో విఓఏ తుకారం ఉన్నారు.



ఖాజాపూర్‌లో పరీక్షలు రాస్తున్న మహిళలు

# రామాయంపేటను నియోజకవర్గంగా ప్రకటించాలి

## -తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం




రామాయంపేటలో నియోజకవర్గ కేంద్రం కోసం భారీర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

**రామాయంపేట, మార్చి 30, ప్రభాతవార్త:**
రామాయంపేటను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం రామాయంపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రామాయంపేట, నిజాంపేట మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి తమ డిమాండ్‌ను అధికారులకు తెలియజేశారు. ఈసందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్యానాగరాజు మాట్లాడుతూ, రామాయంపేటకు ప్రత్యేకమైన రాజకీయచరిత్ర ఉందని గుర్తుచేశారు. ఒకప్పుడు రామాయంపేట నియోజకవర్గంగా ఉండగా ఇక్కడ పోటీచేసి అంజయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన విషయం గర్వకారణమన్నారు. కొన్నికారణాల వల్ల గతంలో నియోజకవర్గ హోదా కోల్పోయిందని, ఇప్పుడు మళ్లీ ఆ హోదా సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రామాయంపేటను మళ్లీ నియోజకవర్గంగా ప్రకటించేందుకు అందరూ ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఏఎంసి చైర్మన్ సరాపు యాదగిరి మాట్లాడుతూ, ఘనచరిత్ర కలిగిన రామాయంపేట నియోజకవర్గం అప్పటి నాయకుల లోపాల వల్లే కోల్పోయిందన్నారు. ప్రస్తుతం డీలిమిటేషన్ నేపథ్యంలో కొత్త నియోజకవర్గాల ఏర్పాటు కోసం అనుకూలపరిస్థితులు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రామాయంపేటకు మళ్లీ నియోజకవర్గ హోదా రావాలంటే ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ పోచమ్మల నవనీతగణేష్, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, బైరం స్వప్నకుమార్, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డాకి శ్యామలస్వామి, పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, మండల అధ్యక్షులు బండారి మహేందర్‌రెడ్డి, నిజాంపేట మండల అధ్యక్షులు వెంకటగౌడ్‌తోపాటు రామాయంపేట, నిజాంపేట మండలాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సర్పంచులు, మాజీసర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతశిఖరాలు అధిరోహించాలి



వేడుకల్లో భరతనాట్యం చేస్తున్న విద్యార్థుల దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 30, ప్రభాతవార్త:**
చిన్నారుల భవిష్యత్ విద్యతోనే ముడిపడి ఉందని, ఉన్నత విద్యతోనే ఉన్నతశిఖరాలు అధిరోహించగలరని మున్సిపల్‌చైర్మన్ సిహెచ్.కుమార్‌గౌడ్ అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీపరిధిలోని దోమడుగులోని సెంట్ డాన్‌బోస్కో హైస్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతికనృత్యాలు అలరించాయి. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్‌పర్సన్ చిమ్ముల సంధ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ స్వరూప్‌రెడ్డి, అధ్యక్షుడు అభిశెట్టి నారాయణ, డైరెక్టర్ వెంకటరావు, ప్రిన్సిపల్ వర్షాకత్తుల, డీన్ సునంద, అభిషేటి రాజశేఖర్, కౌన్సిలర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మనూర్‌లో ఒక మోస్తరు వర్షం

### -జాతీయ రహదారిపై ఆగిపోయిన వాహనాలు




వర్షంతో జాతీయ రహదారిపై ఆగిపోయిన వాహనాల దృశ్యం

**మనూర్, మార్చి 30, ప్రభాతవార్త:**
మండలంలోని పలుగ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురిసింది. జాతీయరహదారి పనులు కొనసాగుతుండటంతో వర్షం కురియడంతో అటుగా ప్రయాణించే వాహనచోదకులు అవస్థలకు గురికావాల్సి వచ్చింది. భారీవాహనాల పరిస్థితి దయనీయంగా మారింది. జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నా అవసరమైనచోట్ల తాత్కాలికమార్గం ఏర్పాటు చేయకపోవడం, ఏర్పాటుచేసినా, సక్రమంగా లేకపోవడంతో వాహనాల చోదకులు పడరానిపాట్లు పడాల్సి వచ్చింది.

## మాజీ సర్పంచుల అరెస్టు




మాజీ సర్పంచులను అరెస్టుచేసిన పోలీసుల దృశ్యం

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:**
గ్రామాభివృద్ధి కోసం వడ్డీకి అప్పులుతెచ్చి అభివృద్ధి పనులు చేపట్టి రెండున్నర సంవత్సరాలు దాటుతున్నా, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకుండా రాష్ట్రప్రభుత్వం కాలయాపన చేయడం తగదని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం బకాయిపడ్డ బిల్లులను చెల్లించాలని డిమాండ్‌చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులను అల్లాదుర్గం పోలీసులు అరెస్టుచేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈసందర్భంగా మాజీసర్పంచులు మాట్లాడుతూ చేసిన అభివృద్ధి పనులకు ఏళ్ల తరబడి నిధులు మంజూరు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిపడిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీసర్పంచులు బేతయ్య, శివరాం, బలరాంరెడ్డిలు డిమాండ్ చేశారు.

## బెట్టింగులు వద్దు జీవితాలను బేజారు చేసుకోవద్దు

### -మండల యువతకు ఎస్ఐ దోమ సుజిత్

**న్యాల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:**
విద్యార్థులకు వార్షికపరీక్షలు దాదాపుగా ముగిసిపోవడం, ఐపిఎల్ క్రికెట్ ప్రారంభంకావడం యువతకు శుభసూచకమని, క్రికెట్‌ను ఆస్వాదించడం వరకు బాగా ఉంటుందని, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికిపోయి తమజీవితాలను బేజారుచేసుకోవద్దని ఎస్ఐ దోమ సుజిత్ మండల యువతకు సూచించారు. సులభమార్గంలో డబ్బులు సంపాదించవచ్చన్న దురాశతో బెట్టింగ్‌లకుపోయి ఆర్థికంగా అవస్థలుపడి తమ కుటుంబాలు రోడ్డుపాలయ్యేలా చేసుకోవద్దని హితవు పలికారు. యువత క్రమశిక్షణతో రోజులుగడిపితే ఉన్నతశిఖరాలకు చేరుకోవడం ఖాయమని, బెట్టింగ్‌ల జోలికిపోయి తమ ఆరోగ్యాలను పాడు చేసుకోవడం, కేసులు నమోదుకావడం, జైలుశిక్షలు అనుభవించడం, కుటుంబ సభ్యులు మానసికంగా అవస్థలు పడకుండా చూసుకోవాలన్నారు. యువత మంచిమార్గంలో పయనించేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఎస్ఐ దోమ సుజిత్ సూచించారు.

## అల్లాదుర్గం కేంద్రంగా కొత్త నియోజకవర్గం చేయాలి

### -ప్రధాన మంత్రి కార్యాలయంలో వినతిపత్రం
### -అసెంబ్లీ సాధనసంఘం అధ్యక్షులు బ్రహ్మం

**అల్లాదుర్గం, మార్చి 30, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన అల్లాదుర్గంకేంద్రంగా కొత్త శాసనసభ నియోజకవర్గాన్ని ఏర్పాటుచేయాలని అల్లాదుర్గం అసెంబ్లీ సాధనసంఘం అధ్యక్షులు కంచరి బ్రహ్మం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయంలో కంచరి బ్రహ్మం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కంచరి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో అల్లాదుర్గం సబ్‌డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయిందని, ఫలితంగా ప్రజలు మెరుగైనసౌకర్యాలను అందుకుంటున్నారని ఆనందం వ్యక్తంచేశారు. చారిత్రాత్మకప్రాంతమైన అల్లాదుర్గం 161వ రహదారికి ఆనుకుని ఉందని, 379 సర్వేనంబర్‌లో ప్రభుత్వభూమి విస్తారంగా ఉందని గుర్తుచేశారు. అల్లాదుర్గంలో జూనియర్ సివిల్‌కోర్టు, సిఐ, పంచాయతీరాజ్, నీటిపారుదల, ఐసిడెస్, ప్రభుత్వకళాశాల, గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయన్నారు. భౌగోళికంగా అల్లాదుర్గం పరిసర మండలాలకు మధ్యలో ఉండటంతో పరిపాలన అనువుగా ఉంటుందన్నారు. అల్లాదుర్గం అసెంబ్లీ సాధనసంఘం ఆధ్వర్యంలో 2017 నుంచి 2024 వరకు ప్రధాన మంత్రి కార్యాలయం, భారత ఎన్నికల కమిషన్‌కు వినతిపత్రాలు అందచేసినట్లు గుర్తుచేశారు. టేక్మాల్, రేగోడ్, పెద్దశంకరంపేట్ మండలాలను కలుపుకుంటూ అల్లాదుర్గంకేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని కంచరి బ్రహ్మం సూచించారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

### -వార్డుల్లో సమస్యలపై మున్సిపల్ చైర్మన్ పర్యటన



సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 30, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి 21వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణపనులకు సోమవారం శంకుస్థాపనచేశారు. వార్డు కౌన్సిలర్ శ్రీచూర్ణం చక్రపాణి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్ శంకుస్థాపన నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11వ, 12వ వార్డుల్లో పర్యటించి ప్రజాసమస్యలను పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో అంతరాయాలు, డ్రైనేజీసమస్యల వల్ల నిలిచిపోతున్న మురుగునీరు, అపరిశుభ్రంగా ఉన్న కాలువలను స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా చైర్మన్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అధికారులతో సమన్వయం చేసుకుని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, కాలనీవాసులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ చిమ్ముల సంధ్యగోవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్‌గౌడ్, విజయలక్ష్మి, జైపాల్‌రెడ్డి, నాయకులు హుస్సేన్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్‌ఎస్‌లో సమస్యలు పరిష్కరించండి

### -ప్రజావాణిలో పూర్వ విద్యార్థుల వినతి



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న పూర్వ విద్యార్థులు

**న్యాల్‌కల్, మార్చి 30, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిచేస్తూ పాఠశాల పూర్వవిద్యార్థులు సోమవారం న్యాల్‌కల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో 5వందలకు పైగా విద్యార్థినీవిద్యార్థులు విద్యను అర్జిస్తున్నారని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సరిపడా మరుగుదొడ్లు లేక నిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు పడరానిపాట్లు పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. విద్యార్థులు ఆరుబయట బహిర్భూమికి వెళ్లాల్సిన దయనీయ దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యాప్రమాణాల మెరుగుకు కృషిచేయాలని పాఠశాల పూర్వ విద్యార్థులు వినతిచేశారు.

## బెట్టింగులతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

### -మండల యువతకు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్

**ఝరాసంగం, మార్చి 30, ప్రభాతవార్త:**
ఐపిఎల్ క్రికెట్ ప్రారంభం కావడం యువతకు శుభసూచకమని, ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికిపోయి తమ జీవితాలను బేజారుచేసుకోవద్దని ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ మండల యువతకు సూచించారు. సులభమార్గంలో డబ్బులు సంపాదించవచ్చన్న దురాశతో బెట్టింగ్‌లకుపోయి ఆర్థికంగా నష్టపోయి తమ కుటుంబాలు రోడ్డున పడేలా చేసుకోవద్దని హితవు పలికారు. యువత క్రమశిక్షణతో రోజులుగడిపితే ఉన్నతశిఖరాలకు చేరుకుంటుందని, బెట్టింగ్‌ల జోలికిపోకుండా కుటుంబసభ్యులను మానసికంగా అవస్థలు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ ఈ సందర్భంగా సూచించారు.

## ఆర్టిజన్ కార్మికుల వంటావార్పు



వంటావార్పుతో నిరసన తెలుపుతున్న ఆర్టిజన్ కార్మికులు

**జోగిపేట, మార్చి 30, ప్రభాతవార్త:**
విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఎపిఎస్ఇబి రూల్స్ వర్తింపచేయాలని, అలాగే సమానపనికి సమానవేతనం అందచేయాలని టివిఎఈ జెయిసి నాయకులు డిమాండ్‌చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్‌కమిటీ పిలుపుమేరకు సోమవారంనా జోగిపేట ట్రాన్స్‌కో డిఇ కార్యాలయంముందు ధర్నా నిర్వహించారు. అనంతరం నిరసన కార్యక్రమంలో భాగంగా అక్కడే వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని, మీటర్ రీడింగ్ వర్కర్లను, పోల్‌టుపోల్ వర్కర్లను, ఎఫ్‌ఓసి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలు విలీనం చేసుకోవాలని డిమాండ్‌చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయంలేకుండా పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా వారు కార్మికులకు తమమద్దతు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు రంజిత్, జోగినాథ్, రాజెందర్, సాయిలు, పవన్, నాగరాజు, మల్లేశం, సుధాకర్, హరిక్రిష్ణ, సురేష్, వాసీమ్, ముక్తార్‌పాష తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్‌కోసం ఏప్రిల్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలి

### -మున్సిపల్ కమిషనర్ రవీందర్

**జోగిపేట, మార్చి 30, ప్రభాతవార్త:**
అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో తైబజార్, పశువులసంత, మేకలసంతలకు వేలంపాట నిర్వహించనున్నామని, ఇందుకోసం ఏప్రిల్ 9వరకు దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ ఎ.రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే వేలంపాటకు పిలుపు ఇచ్చినప్పటికీ అర్హులైనవారి నుంచి దరఖాస్తులు రానందున, మరోసారి ఈ గడువును పెంచినట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 10న వేలంపాట వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తైబజార్, మేకలసంత, పశువులసంతలకు ధరావత్తు లక్ష రూపాయలు, కబేళాకు 25వేల రూపాయలు చెల్లించాలని ఆయన తెలిపారు. 2027 మార్చి 31 వరకు సంవత్సరకాలానికి వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఏప్రిల్ 9వ తేదీ సాయంత్రంలోగా మున్సిపల్ కార్యాలయంలో తమ దరఖాస్తులను అందచేయాలని కోరారు.

## ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి!

### -సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో



జోగిపేటలో రాస్తారోకో నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

**జోగిపేట, మార్చి 30, ప్రభాతవార్త:**
ఆశావర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జోగిపేటలోని జోగినాథచౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. అందోలు డివిజన్ సిఐటియు కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చినమాట ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ వేతనాన్ని ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ఆశాకార్యకర్తలు పనిచేశారని, తక్షణమే ఆశాలకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించటంతోపాటుగా ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, లేనిపక్షంలో సమ్మె చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాయూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, గంగమణి, విమల, మానెమ్మ, పద్మ, అడివి అమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల మహోభావాలను దెబ్బతీస్తే కఠినచర్యలు

### -సర్పంచి చంద్రం కృష్ణాగౌడ్



అవగాహనకల్పిస్తున్న సర్పంచి చంద్రం కృష్ణాగౌడ్, ఎస్సై అమరేందర్‌రెడ్డిలు

**కౌడిపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:**
దళితులను కులంపేరుతో దూషించడంకాని, రెండుగ్లాసుల పద్ధతిని పాటించడంకాని, దేవాలయాలలోకి ప్రవేశించకుండా ఎవరైనా అడ్డుకుంటే అందుకు బాధ్యులైనవారిపై కఠినచర్యలు తప్పవని సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు, మండలాధ్యక్షులు, గ్రామసర్పంచి చంద్రం కృష్ణాగౌడ్ హెచ్చరించారు. సోమవారం కౌడిపల్లి ఎస్సీ కమ్యూనిటీభవనంలో జిల్లా పౌరహక్కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎస్సీలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేయగా స్థానిక ఎస్సై అమరేందర్‌రెడ్డి, సర్పంచి చంద్రం కృష్ణాగౌడ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆర్ఐ విజయలక్ష్మి, కౌడిపల్లి గ్రామానికి చెందిన దళితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి

### -తహసీల్దార్‌కు చిద్రుప్ప గ్రామస్థుల వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

**కంది, మార్చి 30, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని చిద్రుప్పగ్రామంలోని ప్రభుత్వభూమిని కాపాడుకునేందుకు సర్వేచేపట్టాలని గ్రామస్థులు తహసీల్దార్ రవికుమార్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని పెద్దచెరువు శిఖంభూమిని, చెరువుకట్టకింద, సర్వేనంబర్ 1 లోని ప్రభుత్వభూమిని సర్వేయర్‌తో సర్వేచేయించాలని డిమాండ్‌చేశారు. సర్వేచేపట్టి ప్రభుత్వభూములు కబ్జాకాకుండా ఉండేందుకు హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కుంటలు, చెరువులను సర్వేచేయించాలని సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.రఘురామ్‌గౌడ్, భుజంగంరెడ్డి, మహేష్‌గౌడ్ తదితరులు సూచించారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాసభ




మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కిరణ్

**చిలిపిచెడ్, మార్చి 30, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం మహాజనసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కిరణ్, సిఈఓ దత్తాత్రి, నేతృత్వంలో జరిగిన ఈసభలో గత ఏడాదికాలంలో జరిగిన ఆర్థికలావాదేవీలను సభ్యుల ముందు ఉంచారు. సంఘం సాధించిన పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ మాజీ చైర్మన్ ధర్మారెడ్డి, గ్రామ సర్పంచి బెస్త దుర్గాచలం, సహకార సంఘం సిబ్బంది నర్సింలు, రాజు, మల్లేశం, పాలకవర్గ సభ్యులు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షకులు అవధూతగిరిమహారాజ్

### -రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి



పూజలుచేస్తున్న రంగంపేట పీఠాధిపతి మాధవానందసరస్వతి

**ఝరాసంగం, మార్చి 30, ప్రభాతవార్త:**
సనాతనధర్మ పరిరక్షణ, విశ్వమానవధర్మ ప్రచారం, పేదలకు వైదికవిద్య అందించడం, ప్రభుత్వ వైద్యశాలలకు ఉచితంగా కోట్లవిలువచేసే భూమిని ఇవ్వడం, గోసేవ, నిత్యం ఆధ్యాత్మికచింతనతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ అభినందనీయులని రంగంపేట పీఠాధిపతి మాధవానందసరస్వతి మహారాజ్ పేర్కొన్నారు. సోమవారం మండలపరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని మాధవనందసరస్వతి సందర్శించి ఆశ్రమంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికి చేరుకున్న మాధవానంద సరస్వతిమహారాజ్‌ను ఆలయరాజగోపురంవద్ద శ్రీపాదస్వామి వేద పాఠశాల విద్యార్థుల బృందం వేదమంత్రాలు వల్లిస్తూ మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతంపలికారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలు, దత్తాత్రేయ స్వామి, ఆదిశంకరాచార్యుల ఆద్దాలమండపం, పంచవృక్షాలు గోమందిరాలను సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయమాత, ఆనందగిరిమాత, నందినిగిరి, భక్తులు పాల్గొన్నారు.

## రైతువేదికలో పంట మార్పిడిపై అవగాహన

**కొల్చారం, మార్చి 30, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట రైతువేదికలో తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా నోడల్ అధికారి, శాస్త్రవేత్త కె.రాహుల్‌విశ్వకర్మ హాజరై రైతులకు పంటలనిర్వహణపై సూచనలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటమార్పిడి (క్రాప్ రొటేషన్) అనేది ఒకేపొలంలో ప్రతి సంవత్సరం లేదా ప్రతి సీజన్‌లో ఒకే పంటను కాకుండా వేర్వేరు పంటలను వరుసగా సాగుచేసే వ్యవసాయ విధానమని తెలిపారు. ఈ విధానం ద్వారా నేలసారాన్ని పెంచడంతోపాటు పంటల దిగుబడిని మెరుగుపరచుకోవచ్చన్నారు. ఒకే పంటను పదేపదే సాగుచేస్తే నేలలోని పోషకాలు తగ్గిపోతాయని, పంటమార్పిడి చేయడం వల్ల నేల సారవంతం అవుతుందనిచెప్పారు. అదేవిధంగా పంట మార్పిడి వల్ల తెగుళ్లు, కీటకాల ప్రభావం కూడా తగ్గుతుందని అన్నారు. రైతులు ఈపద్ధతిని అనుసరించడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయానికి సంబంధించిన సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు.

# అనుమతి ఇవ్వలేదు.. నిర్మాణాలపై చర్యలేవి..?

## -కౌన్సిలర్ బెంబడి సంజీవరెడ్డి



అన్నారంలో 261 సర్వేనంబర్లో చేపడుతున్న నిర్మాణాలు

**గుమ్మడిదల, మార్చి 30, ప్రభాతవార్త:**
ప్రభుత్వ భూముల్లో కబ్జాలుచేసి నిర్మాణాలు చేస్తున్నారు. వాటిని రక్షించాలని సమాచార చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న కౌన్సిలర్ బెంబడి సంజీవరెడ్డి మున్సిపల్ అధికారులు వివరాలతో కూడిన ధ్రువపత్రాన్ని అందజేశారని విలేకరులతో తెలిపారు. ఆదివారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారంలో 8వవార్డు కౌన్సిలర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 16న 261 సర్వే నంబర్ 588 ఎకరాల ప్రభుత్వభూముల్లో కొంత మంది కబ్జాలుచేసి నిర్మాణాలు చేస్తున్నారని వాటి వివరాలు, డాక్యుమెంటు పత్రాలను ఇవ్వాలని, ఎంతమంది ఎక్స్ సర్వీస్‌మెన్లు ఉన్నారు? సమీపంలో ఉన్న భారీపరిశ్రమ చేస్తున్న నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి? ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలకు ఎలాంటి నిర్మాణాలు ఉన్నాయి? ఉంటే వాటి ప్రతులను ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. ఈ విషయంపై మున్సిపాలిటీ అధికారులు స్పందిస్తూ తనకు వివరాలతో కూడిన సర్టిఫికెట్లను అందించారని తెలిపారు. ఇందులో 261 సర్వే నంబర్‌లోని 588 ఎకరాల భూమిలో మున్సిపాలిటీ నుంచి బిల్డింగ్స్ పర్మిషన్లు, లేఔట్ పూర్తివివరాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకోగా, మున్సిపాలిటీ అయిన తర్వాత హెచ్ఎండిఎ లేఔట్ మినహాయించి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని సమాచారం ఇచ్చారు. 261 సర్వేనంబర్ భూమిలో ఓభారీ పరిశ్రమ కబ్జాచేసి నిర్మిస్తున్న ప్రహరీకి అనుమతులు లేవని, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలకు కూడా అనుమతులు ఇవ్వలేదని సమాచారం ఇచ్చారని తెలిపారు. ఈసందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అనుమతులులేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నా, ఎందుకు చర్యలు తీసుకోవటంలేరని ఆగ్రహం వ్యక్తంచేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే 261 సర్వేనంబర్ భూములను సందర్శించి ఎలాంటి కబ్జాలైనా నిర్మాణాలను కూల్చి వేయాలని, పేదరైతులకు న్యాయం జరగాలని చెబుతున్నా, సంబంధిత రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదో వివరణ ఇవ్వాలని తెలిపారు. కబ్జాచేసి నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు.